# బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతి ఒక్కరూ ఖాతా కలిగి ఉండాలి
- అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్



చెక్కు అందిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరీమ అగ్రవాల్

**దిశ, కొండపాక :** ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా కలిగి ఉండి బ్యాంకులు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ గరీమాఅగర్వాల్ పేర్కొన్నారు. కొండపాకలో ఆర్థికపరమైన చేరికలు పలు అంశాలపై బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా గరిమాఅగర్వాల్ మాట్లాడుతూ బ్యాంకు ఖాతా ఉంటేనే ప్రభుత్వ పథకాలు అందుతాయని తెలిపారు. ఎలాంటి రుణాలు కావాలన్నా ప్రభుత్వ బ్యాంకుల నుంచే పొందాలని, ప్రైవేటు బ్యాంకుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడవద్దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజనలో బీమా చేసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచిత భీమా సౌకర్యం ఉందని, వారికి అవగాహన కల్పించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఆన్ లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటీపీ లింకుల వంటి వాటిని షేర్ చేయకూడదని పేర్కొన్నారు. ఏదైనా ఆన్ లైన్ మోసం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. యూనియన్ బ్యాంక్ ఏజీఎం రితీష్ పటేల్, డీసీసీబీ సీఈఓ శ్రీనివాస్, పలువురు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.